# అధికార బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు

- టిఆర్ఎస్ పార్టీ నాయకులు కా ర్యకర్తలపై అక్రమ కేసులు బ నాయిస్తూ బైండోవర్ చేస్తు భ యభ్రాంతులకు గురి చేస్తున్నా రు
- రెండు సంవత్సరాలైనా మహి ళలకు ఇస్తామన్న 2500 ఏవి
- గత బిఆర్ఎస్ ప్రభుత్వ హా యంలో అదిలాబాదులో 1100 కోట్ల అభివృద్ధి పనులు చేశాం
- అదిలాబాదులో ఓటు అడిగే హక్కు బిజెపి, కాంగ్రెస్ లకు లేదు
- అదిలాబాద్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగిరేస్తాం
- మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పా ర్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

13లో



ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 11-2-2026 | పేజీలు: 16



# మున్సిపాలిటీ ఎన్నికకు పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

- 1000 సిబ్బందితో పోలీసు బందోబస్తు ప్రక్రియ
- పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమ లు
- 35 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్టాటిక్ ఫోర్స్, స్పెషల్ పార్టీ బలగాలు
- ఇప్పటివరకు పట్టణం లో 200 వ్యక్తులు బైండోవర్
- 80 మద్యం కేసులు నమోదు దాదాపు 30 లక్షల నగదు స్వాధీనం
- 20 ఆయుధాల సేఫ్ డిపాజిట్
- బందోబస్తులో పాల్గొననున్న ఫారెస్ట్, టిజిఎస్పి, ఏసీబీ, జైళ్ల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఎలక్ట్రి సిటీ, ఆర్టిసి, సిబ్బంది
- పోలింగ్ స్టేషన్స్, స్ట్రైకింగ్ ఫో ర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూ ట్ మొబైల్స్ లతో బందోబస్తు ఏర్పాటు
- ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులకు ఎన్ని కలు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

12లో

# రెండు గంటల్లో చేదించిన దొంగ తనం కేసు, నిందితుడి అరెస్ట్

- దొంగతనం చేయబడిన మూ డున్నర తులాల బంగారం, 50 తులాల వెండి, 8 తులాల రాగి తిరిగి రికవరీ
- 100% రికవరీ
- కేసు చేదించిన జైనథ్ పోలీసు లు
- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ
- అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి

13లో

# రెండేళ్ల పాపను తల్లి ఒడికి చే ర్చిన 2 టౌన్ పోలీసులు

**టూ టౌన్ సీఐ కె. నాగరాజు సహకరించిన అధికారులు, షూ ర్ ఎన్జీవో సిబ్బంది**



ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి లో ఈ నెల 4 న రెండేళ్ల చిన్నా రి ఒంటరిగా ఏడుస్తూ కనిపిం చగా, అప్రమత్తమైన సెక్యూరి టీ గార్డు అమీర్ వెంటనే గుర్తిం చి అవుట్‌పోస్ట్ పోలీసులు ర వీందర్ రెడ్డి, అబీదుల్లా హుసే న్, ఐటీడీఏ హెల్ప్ డెస్క్ ఉద్యో గి బలిరాం వారికి సమాచారం అందించారు. వారు పాపను సురక్షితంగా సంరక్షణ లోకి తీ సుకున్నారు. నర్సింగ్ అధికారు లు అరుణ, ఉజ్వల రాత్రి సమ యంలో చిన్నారికి అవసర మై న సపర్యలు అందించారు. స మాచారం అందుకున్న డీసీపీ వో రాజేంద్ర ప్రసాద్, షూ్యర్ ఎ న్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది రిమ్స్ కు చేరుకుని వివరాలు సేకరిం చి, పాపను శిశు గృహానికి తర లించారు. ఇదే సమయంలో మహారాష్ట్రలోని మాండ్వి ప్రాం తానికి చెందిన తల్లి భారతి త న కుమార్తె అకీరాను వెతుకు తూ ఆదిలాబాద్‌కు చేరుకొని సమాచారం కోసం ప్రయత్నిం చారు. ఈ విషయం తెలుసు కున్న డీసీపీవో సిబ్బంది ఆది లాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేష న్‌లో ఫిర్యాదు చేయగా, సీఐ కె. నాగరాజు విచారణ చేపట్టి శిశుగృహంలో ఉన్న పాపనే త ల్లి వెతుకుతున్న చిన్నారి అని నిర్ధారించారు. అనంతరం గు రువారం శిశుగృహ మేనేజర్ వి జయలక్ష్మి, షూ్యర్ ఎన్జీవో కో ఆర్డినేటర్ వినోద్ సమక్షంలో పాపను తల్లి భారతి కి అప్ప గించారు. పోలీసులు, రిమ్స్ సి బ్బంది, డీసీపీవో, షూ్యర్ ఎన్జీ వో ప్రతినిధుల సమన్వయంతో తల్లిపాపలు కలుసుకోవడం పట్ల తల్లి భారతి హర్షం వ్యక్తం చేస్తూ అందరికీ కృతజ్ఞతలు తె లిపారు.

# పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో కమిషనర్ అన్వేష్ తో కలిసి ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి



పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి, సామాగ్రిని, సిబ్బందిని సురక్షితంగా కేటాయించిన ప్రకారం పోలింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని, ఈసారి ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖతో పాటు అటవీ, ఆబ్కారీ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు కాదు ఆత్మగౌరవానికి ఓటు కావాలి

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్నడూ లేనివిధంగా ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ఓటుకు నోటు ఇస్తుంటే, మరికొందరు నోటుతో పాటు మద్యం, మాంసం, బియ్యం వంటి పంపకాలతో ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. "ఇదంతా దేనికోసం? ఇన్ని సంవత్సరాలు మనం బియ్యం కొనలేని బ్రతుకు బ్రతుకుతున్నామా? మన ఆత్మగౌరవం విలువను ఒక కరెన్సీ నోటుతో వెలగట్టగలరా?" అని ప్రశ్నించారు. "మన పిల్లల భవిష్యత్ విలువ కేవలం క్వార్టర్ సీసా లేదా ఫుల్ బాటిల్‌తో సమానమా?" అంటూ ఓటర్లను ఆలోచించాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్‌గా ఎన్నికైన వారికి నెలకు కేవలం 6 వేలు మాత్రమే జీతం ఉంటుందని గుర్తుచేశారు. అంటే సంవత్సరానికి 72 వేలు కాగా ఐదేళ్ల కాలంలో మొత్తం 3 లక్షల 60 వేలు మాత్రమే అని వివరించారు. "అలాంటి పరిస్థితిలో ఈ ఎన్నికల్లో కోట్ల రూపాయల ఖర్చు ఎందుకు? ఖర్చు పెట్టినవాడు సంపాదించుకోవడానికే చూస్తాడు తప్ప అభివృద్ధి చేయడు అనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ఇప్పటివరకు ప్రజల కోసం పని చేయని కొందరు నాయకులు ఇప్పుడు ముందస్తు అగ్రిమెంట్లు, కమిట్మెంట్లు ఇస్తూ ఐదేళ్ల పాటు ప్రజలను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. "గతంలో రాసిన అగ్రిమెంట్ల పాలన ఏమైందో ప్రశ్నించాలి" అని సూచించారు. తాము యువకులమని, రానున్న రోజుల్లో అభివృద్ధికి పాటుపడే ఆలోచనతో ముందుకు సాగుతామని మహేష్ వర్మ స్పష్టం చేశారు. "కలిసికట్టుగా మన వాటా మనం సాధించుకునే పోరాటం చేస్తాం. అభివృద్ధికి బాటలు వేస్తాం. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తాం. నూతన రాజకీయాలకు జీవం పోసి, డబ్బు రాజకీయాలు చేసే వారికి బుద్ధి చెబుతాం" అని తెలిపారు. "మనం తీసుకునేది ఓటుకు నోటు కాదు. మనకున్న ఓటు హక్కుతో మన ఆత్మగౌరవం, అధికారం, మన వాటాను మనమే గుంజుకుందాం" అని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలని అన్నారు. "ఓటు ఒక ఆయుధం. దాన్ని సరిగ్గా ఉపయోగిస్తే అభివృద్ధి, అధికారం వైపు నడిపిస్తుంది. స్వార్థానికి వాడితే బానిసగా మారుస్తుంది. మీ నిర్ణయం ఏదైనా మా ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది" అని అన్నారు. చివరగా, కత్తెర గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి ఆదరించాలని, అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.

# 12న బెల్లంపల్లిలో నాలుగు జిల్లాల స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కళావేదిక ఆడిటోరియంలో ఈ నెల 12వ తేదీన నాలుగు జిల్లాల స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు స్కై జిమ్ నిర్వాహకులు పి. సదానందం తెలిపారు. తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సౌజన్యంతో స్కై జిమ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరగనున్నాయని, ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన బాడీ బిల్డర్లు పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని క్రీడాభిమానులు అధిక సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని సదానందం కోరారు. మరిన్ని వివరాలకు 90595 40130 మొబైల్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.




# కాళేశ్వరం బాధిత రైతులకు భరోసా.

నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేకూర్చే దిశగా రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక చర్యలు చేపట్టారు. కోటపల్లి మండలం బబ్బురు చెలుక గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 192 ఎకరాల భూములకు సంబంధించి సుమారు 17 కోట్ల 41 లక్షల 44 వేల 655 నష్టపరిహారాన్ని రైతులకు స్వయంగా అందజేశారు. ఎన్నో ఏళ్లుగా నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతుల ఆకాంక్షలు మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో నెరవేరాయని గ్రామస్తులు తెలిపారు. రైతుల హక్కులను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి పేర్కొన్నారు. భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నష్టపరిహారం అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు డప్పు చప్పుళ్లతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. నష్టపరిహారం చెక్కుల పంపిణీతో బబ్బురు చెలుక గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# కార్మికుల చెక్కు అందిస్తున్న సర్పంచ్ ఉప సర్పంచ్

నూతనంగా ఎన్నికైన కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు మంగళవారం తన మొదటి చెక్కుపై సంతకం పెట్టారు. ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న కార్మికుల జీతాల కోసం చెక్కుపై మొదటి సంతకం చేసి కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుధ్యం పనుల్లో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అందుకే తన మొదటి చెక్కును కార్మికుల జీతాల కోసం కేటాయించమన్నారు. తమ పాలనలో పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పారిశుధ్య విషయంలో ప్రజలు తమ దృష్టికి నేరుగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి గణేష్, కారోబార్ గద్దల వెంకన్న, జీపి కార్మికులు తదితరులు ఉన్నారు.





# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులంతా ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి అన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మంగళవారం జరిగిన సమావేశం లో పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటిని 4 లేబర్ కోడ్లుగా మార్చడం ద్వారా కార్మికులను కట్టుబానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని వారు తీవ్రంగా విమర్శించారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా ఈ లేబర్ కోడ్లు రూపొందించబడ్డాయని, వాటి అమలుతో కార్మికులు దశాబ్దాలుగా సాధించుకున్న హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి జేఏసీ ఆధ్వర్యంలో ఎస్ఆర్పి 1, 3 గనుల వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జట్టి శంకర్రావు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి కార్మికులు, కార్మిక సంఘ నాయకులు ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 చట్టాలను రద్దు చేయడం దారుణమన్నారు. లేబర్ కోడ్ల అమలుతో 8 గంటల పని దినానికి బదులు 12 గంటల పని దినం విధించే ప్రమాదం ఉందని, గ్రాట్యూటీ, బోనస్, పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్



వంటి కీలక హక్కులు రద్దయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కూడా ప్రభుత్వం హరిస్తోందని ఆరోపించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని కార్మిక సంఘాలు పార్టీ, భావజాల భేదాలు పక్కనబెట్టి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులంతా విధిగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి అన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, అఫ్రోజ్ ఖాన్, ఐఎన్టీయూసీ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, గర్గె స్వామి, సీఐటీయూ నాయకులు భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్, టీబీజీకేఎస్ నాయకులు పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, సాదుల భాస్కర్, ఐఎఫ్టీయూ నాయకులు బ్రహ్మానందం, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో వైభవంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం



-భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు.





**దండేపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** మండలంలోని నర్సాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు..

### ఘనంగా ఊరేగింపు - ఆధ్యాత్మిక శోభ

ఉదయం నుంచే ఆలయం వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామంలోని ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి, కొత్త కుండలను పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించారు. వేప మండలతో కూడిన బోనాలను నెత్తిన పెట్టుకుని మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పాడిన జానపద పాటలు, శివసత్తుల పూనకాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి..

### లోక కళ్యాణం కోసం వేడుక

ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా అమ్మవారి కల్యాణాన్ని నిర్వహించారు. ప్రజల ఇలవేల్పుగా వెలుగొందుతున్న ఎల్లమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించి, తమ కుటుంబాలను చల్లగా చూడాలని, గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### పాల్గొన్న ప్రముఖులు

ఈ వేడుకలో నర్సాపూర్ గౌడ సంఘం ప్రతినిధులు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. కులమతాలకు అతీతంగా గ్రామస్తులందరూ ఈ వేడుకలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# పరిశీలించిన ఎంపిడివో ప్రవీణ్ కుమార్

**బేజ్జూర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి):** మండలకేంద్రంతోపాటు పలుగ్రామల్లో నిర్వహిస్తున్నా ఉపాధిహామీ కూలీల వద్దకు ఎంపిడివో .ఎపివో రాజన్న.టేక్నికల్ అస్టిటేంట్లు. ఖపంచాయితి పనులను పర్యవేక్షించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. పలు సూచనలు అందించారు. సకాలంలో పూర్తి చేయాలని అని తేలిపారు. దినసరికూలికినష్టంకలగ కుండచూడాలని అన్నారు.బినామి పేర్లు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆయగ్రామల సర్పంచ్ లు.అదికారులు పాల్గొన్నారు



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :** లప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల మాత శిశు ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యాధికారులతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భిణీలు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు పోషక ఆహారం, మందులు అందించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు సమయానుసారంగా అందించవలసిన టీకాలను తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని, అవసరం మేర సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెరమెరి సర్పంచ్‌ను సన్మానించిన ఫూలాజీ బాబా తనయుడు కేశవ్

**కెరమేరి పిబ్రవరి 10,ప్రజా జ్యోతి:** కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రానికి మంగళవారం విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ సంత్ ఫూలాజీ బాబా గారి తనయుడు శ్రీ ఇంగ్లే కేశవ్ దాదా గారిని కెరమెరి గ్రామ సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారు కేశవ్ దాదా గారిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారిని కేశవ్ దాదా గారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫూలాజీ బాబా భక్తులు బొడ్కె శ్యాంరావు, కూటికేల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత**

**కాగజ్ నగర్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి):** 2వ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం కాగజ్ నగర్ పట్టణంలోని డి.ఎ.వి. పాఠశాలలో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కాగజ్ నగర్ మున్సిపాలిటీలోని 30 వార్డులకు గాను 85 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి, సామాగ్రి పంపిణీ సిబ్బందికి భోజన వసతులు, ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ లో సి సి కెమెరాలు, బందోబస్తు కల్పించాలని, ఈ నెల



13వ తేదీన జరగనున్న కౌంటింగ్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో సిసి కెమెరాలు, వీడియోగ్రఫీ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, తహసిల్దార్ మధుకర్, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బీసీల ఓటు బీసీ అభ్యార్థులకే వేయాలి

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో "ఓటు మనదేడ సీటు మనదేడ బీసీల ఓటు బీసీలకే" అనే నినాదంతో బీసీలు రాజకీయ పార్టీలకు అతీతంగా ఓటు వేసి బీసీ బిడ్డలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్ పిలుపునిచ్చారు. ఇది బీసీల రాజకీయ ఐక్యతకు, సామాజిక చైతన్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. జనరల్ స్థానాలు అంటే రెడ్డి, రావులవే అన్న భావనను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, జనరల్ స్థానాల్లో బరిలో ఉన్న బీసీలను పార్టీలకు అతీతంగా గెలిపించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 28 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించారని, అదే సమయంలో పది శాతం ఉన్న అగ్రకులాలు 50 శాతం జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, బీసీల విషయంలో మాత్రం అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు లేని చోట జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీలను గెలిపించడం ద్వారా రాజకీయ న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరిగానే ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఓటు అనే ఆయుధంతో అగ్రకులాలను ఓడించి తెలంగాణలో బీసీ రాజ్యాధికారానికి పునాదులు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏ రాజకీయ పార్టీకి స్పష్టమైన సిద్ధాంతాలు లేవని, నైతిక విలువలు ఉంటే ఏ పార్టీ అయినా ఇతరులతో పొత్తుల్లేకుండా ఎన్నికల్లో పోటీ చేసేదని అన్నారు. కానీ బద్ధ విరోధులమని చెప్పుకునే పార్టీలే అపవిత్ర, అక్రమ



పొత్తులతో గెలవాలని చూస్తున్నాయని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్‌బీజేపీ, కాంగ్రెస్‌బీజేపీ, కాంగ్రెస్‌టీఆర్ఎస్, కాంగ్రెస్‌సీపీఐసీపీఎం, టీఆర్ఎస్‌సీపీఐసీపీఎం, చివరకు కాంగ్రెస్‌టీఆర్ఎస్‌బీజేపీ వంటి విచిత్ర పొత్తులు రాజకీయ వ్యభిచారానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్యాయం చేశాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలంటే మున్సిపల్ ఎన్నికలను వేదికగా చేసుకుని బీసీలు రాజకీయ పార్టీలను పక్కనబెట్టి నేర్చుకోవాలని, సిద్ధాంతాలు విడిచిపెట్టి పొత్తులు పెట్టుకుంటే తప్పు బీసీలకే ఎందుకని ప్రశ్నించారు. అందుకే రాష్ట్రంలోని 136 కులాల బీసీలు, సోదర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలతో ఐక్యంగా పొత్తు పెట్టుకుని బీసీ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని బీసీ సమాజానికి వడ్డేపల్లి మనోహర్ పిలుపునిచ్చారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, కర్మాగారాలకు పోలింగ్ రోజున ఆయా సంస్థలలో పని చేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా వేతనంతో కూడిన సెలవు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు.





## ఫిబ్రవరి 12 సమ్మెపై యూనియన్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మందమర్రి ఏరియా జీఎం.

**మందమర్రి, ఫిబ్రవరి 10( ప్రజాజ్యోతి )** ఫిబ్రవరి 12వ తేదీన గురువారం, కార్మిక సంఘాలు ప్రకటించిన ఒకరోజు సమ్మె నేపథ్యంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, జీఎం కార్యాలయంలో అన్ని కార్మిక సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 12న ఒకరోజు సమ్మెకు పిలుపునిచ్చినప్పటికీ, ఆ డిమాండ్లలో అత్యధిక అంశాలు సింగరేణి కార్మికులకు ప్రత్యక్షంగా సంబంధించినవి కావని తెలిపారు. అలాగే అవి సింగరేణి యాజమాన్యం పరిధిలో పరిష్కరించగల సమస్యలు కూడా కావని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితుల్లో సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 12వ తేదీన కార్మికులు బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని యూనియన్ నాయకులను ఏరియా జనరల్ మేనేజర్ కోరారు. ఈ సమావేశంలో జీఎం కార్యాలయ సిబ్బంది, పర్సనల్ విభాగాధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నికలు శాంతియుతంగా జరగాలని ఆకాంక్ష

**ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో హోమ కార్యక్రమం**

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా మరియు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఫిబ్రవరి 11, 2026 (బుధవారం) న జరుగుతున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగాలని, ప్రజల సంక్షేమం కోసం నిశ్వార్థంగా సేవ చేసే నాయకులు గెలుపొందాలని ఆకాంక్షిస్తూ ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో హోమ కార్యక్రమం నిర్వహించారు. దేశ హితానికి, సనాతన ధర్మ రక్షణకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఈ ఎన్నికలు దోహదపడాలని ఈ సందర్భంగా ప్రార్థనలు చేశారు. ఎన్నికల బరిలో నిలిచిన ప్రతి అభ్యర్థికి మనోధైర్యం కలగాలని, ప్రజలు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన ఈ హోమ కార్యక్రమంలో చందా కిరణ్ కుమార్, కర్ణకంటి రవీందర్, డాక్టర్ రఘునందన్, కండె బద్రి నారాయణ, నాగారపు సంతోష్ కుమార్, రాకేష్ రెన్వా పాల్గొన్నారు. అలాగే ఎన్నికల అభ్యర్థులు బండవరపు జగన్, బోట్ల సత్యం, పెద్దోజు రాధిక, వెంగళ కొమురయ్యతో పాటు ఆర్యసమాజ్ నాయకులు రామయ్య, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలు నెలకొని, ప్రజల మధ్య సామాజిక సౌహార్దం కొనసాగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ఎన్నికల వాతావరణంలో శాంతి, సద్భావన పెంపొందుతుందని వారు అభిప్రాయపడ్డారు.



# ఎన్నికల నేపథ్యంగా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు

**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో నిబద్ధత తో విధులు నిర్వర్తించాలి: జిల్లా ఎస్పీ నితిక పంత్**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పూర్తి అప్రమత్తతతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నితిక పంత్, ఆదేశించారు. రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. కాగజ్‌నగర్ పట్టణంలోని లారీ చౌక్ సమీపంలో ఉన్న బి.ఎం.ఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ నితిక పంత్, పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర బ్రీఫింగ్ దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, చట్టబద్ధమైన విధుల నిర్వహణపై స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుంపులుగా తిరగడం, ప్రలోభాలకు గురిచేయడం లేదా ఓటర్లను బెదిరించే చర్యలకు తావు లేకుండా నిరంతర పహారా నిర్వహించాలని ఆదేశించారు. అధిక ప్రాధాన్యత గల మరియు సున్నిత పోలింగ్ కేంద్రాలలో అదనపు బలగాలను నియమించిన నేపథ్యంలో మరింత అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని



తెలిపారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు గుమికూడకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. డ్యూటీ ముగిసే వరకు ఎవరూ తమ విధి స్థలాన్ని విడిచిపెట్టకూడదని, పోలింగ్ అనంతరం బ్యాలెట్ యూనిట్లు ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే సమయంలో, అలాగే స్ట్రాంగ్ రూమ్ వద్ద పూర్తిస్థాయి భద్రత కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు.

**టిఆర్ఎస్(డి)పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, తో రాజకీయ చతురతను సృష్టించే విధంగా అడుగులు వేస్తూ విజయమే ముఖ్య లక్ష్యంగా ఉద్యమకారు లకు,మేధావులకు అనుభ వజ్ఞులకు టిఆర్ఎస్(డి)పార్టీ బీఫాంలు**

**ఫిబ్రవరి 10, సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి:** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ టిఆర్ఎస్(డి) పార్టీ కార్యచరణను సిద్ధం చేశారు రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, జిహెచ్ఎంసి ఎన్నికల్లో టిఆర్ఎస్ (డి)పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాలో పోటీ చేస్తుందని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవ స్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం నరాల సత్యనారాయణ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులకు రైతులకు, మహిళలకు నిరుద్యోగులకు, యువతకు, అనుభవజ్ఞులకు, పోస్టు గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్లకు,మేధావులకు టిఆర్ ఎస్(డి)పార్టీ బిఫామ్ లు అంద జేసి,ఎన్నికల పూర్తి మెటీరియల్ ఇచ్చి ఎన్నికల్లో ఎన్నికల్లో గెలుపు కోసం కృషి విజయం సాధించే దిశగా కార్యచరణతో అడుగులు ముందుకు వేస్తున్నామని అన్నా రు. రాజకీయ చతురతను పాటిస్తుంది. రాజకీయాలలో నూతన వరవడిని సృష్టించే విధంగా అడుగులు వేస్తుందని విషయం అన్నారు. టిఆర్ఎస్ (డి పార్టీ ఈ ప్రణాళికను పకడ్బందీ ముందుకు తీసుకు వెళ్లడమే తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. విజయమే లక్ష్యంగా ముందుకు దూసుకు వెళ్తుందని అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ (డీ) పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాన్ని ఈ నెల 16వ తేదీ న భద్రాచల రాముని సన్నిధిలో ఆయనపాదాల సాక్షిగా విజయ వంతం కావాలని సీతారాముల ను దర్శించుకొని భద్రాచలంలో రాష్ట్రస్థాయి విస్తృత సమావేశా న్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారా యణ తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లం రాణి,జిల్లా ఉపాధ్యక్షు రాలు పాల సృజన,జిల్లాసహాయ కార్యదర్శులు, పాల కీర్తన, బిందు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలి

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఈనెల 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి ప్రాంతంలో విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక వర్గానికి ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ మంగళవారం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి, ఇప్పటివరకు అమలులో ఉన్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం గోలేటి ప్రాంతంలో డ్రైవర్లు, క్లీనర్లతో కలిసి సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో నూతన బొగ్గు గనులను ప్రారంభించాలని, బొగ్గు బ్లాకులను పూర్తిగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేలు కేటాయించాలని, 12 గంటల పనివిధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. అలాగే 'హిట్ అండ్ రన్' నిబంధనలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. దేశంలోకి తీసుకువస్తున్న విదేశీ పెట్టుబడులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించి, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వెంకటేష్ కుమారు, సత్యనారాయణతో పాటు ఇతర కార్మికులు పాల్గొన్నారు.





# సేవాలాల్ జయంతి ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక

**జన్నారం,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి):** సంత్ సేవాలాల్ ఉత్సవ మండల నూతన కమిటీని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా లాకావత్ నందు నాయక్, కార్యదర్శిగా భూక్యా సదా సింగ్ ఉపాధ్యక్షులుగా బోడ రవి నాయక్, భూక్య సంతోష్ నాయక్,సంయుక్త కార్యదర్శులుగా జాదవ్ సుదాం నాయక్,జర్పుల ధర్మ నాయక్, సాంస్కృతిక కార్యదర్శిగా లావుడ్య రమేష్,కోశాధికారి గా నూనావత్ భగవాన్ దాస్, సలహాదారులుగా పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షుడు లాకావత్ నందు నాయక మాట్లాడుతూ ఈనెల 17న నిర్వహించే 278వ సంత సేవాలాల్ జయంతి ఉత్సవాలను అందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని, దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# ఓ టే ద్దాం రం డి ....ఓటరు చైతన్య గీతం

**మంచిర్యాల రచయిత: గుండేటి యోగేశ్వర్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత,**

**( (మంచిర్యాల నగరపాలక పురపాలిక ఎన్నికల సందర్భంగా)**

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** రండి రండి రండి... పుర,నగర పౌరులంతా కదలిరండి.

ఓటేద్దాం రండి... భవితకు బాటేద్దాం రండి.
అమ్మలారా అక్కలారా... అన్న లారా అయ్యలారా.
చేయి చేయి కలిపి రండి... సకల జనులారా రండి.
మంచిర్యాల జిల్లా పౌరులమై... తెలంగాణ ఓటరువై.
మన వార్డు, డివిజన్ అభివృద్ధికి... స్వచ్ఛమైన పాలనకై.
గురి తప్పని ఆయుధమై... పుర,నగర పౌరులుగా బాధ్యులమై.
మనోడని చూడకుండా... మంచికి ఓటేద్దాం రండి.
మంచిర్యాల జిల్లా పౌరులమై... తెలంగాణ ఓటరువై..
మన వార్డు, డివిజన్ అభివృద్ధికి... స్వచ్ఛమైన పాలనకై.
గురి తప్పని ఆయుధమై... పుర,నగర పౌరులుగా బాధ్యులమై.
మనోడని చూడకుండా మంచికి ఓటేద్దాం రండి.
రంగు మార్చే నాయకులను... నమ్మి ఓటేయకండి.
ఎర చూపే గాలాలకు...లొంగ కుండా ఓటేయండి.
మందు విందు కానుకలకు... ఆశపడి వేయకండి.
ఓటు వేసి మీరంతా ప్రశ్నించే గొంతుక కండి. ఓటేద్దాం రండి.
రంగు మార్చే నాయకులను... నమ్మి ఓటేయకండి.
ఎరచూపే గాలాలకు...లొంగ కుండా ఓటేయండి.
మందు విందు కానుకలకు... ఆశపడి వేయకండి.
ఓటు వేసి మీరంతా... ప్రశ్నించే గొంతుక కండి.
ఎక్కడున్న ఊరికచ్చి... అందరినీ తీసుకచ్చి.
ఫిబ్రవరి పదకొండు రోజు .. గుర్తింపు కార్డు తో వచ్చి.
ఓపికగా మనమంతా... ఓటేద్దాం రండి.
ఓటేద్దాం రండి ... ప్రగతికి .బాటేద్దాం రండి.



మన వంతుగా బాధ్యులమై ఓటర్లను చైతన్యం చేద్దామని, కలిసి రండని, కలం తో కలిసి రండని మెరుగైన సమాజం కోసం ప్రయత్నం చేద్దాం రండని రచయిత, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ మంగళవారం పిలుపు నిచ్చారు .

# గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెరగడం వల్ల ప్రజల్లో మంచితనం, ఐక్యత:ఎమ్మెల్యే



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** నిలువెత్తు నిదర్శనంగా, గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే ఆలయాలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తుంటాయి. అలాంటి పవిత్ర క్షణాలకు సాక్ష్యంగా నిలిచింది వాంకిడి మండలం సరండి గ్రామం. నూతనంగా నిర్మించిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామమంతా భక్తి శోభతో విరాజిల్లింది. ఈ మహోత్సవానికి ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ఆలయాన్ని ఘనంగా ప్రారంభించారు. భక్తి, సంప్రదాయాలతో మొదలైన ఉత్సవం ఉదయం నుంచే సరండి గ్రామంలో ప్రత్యేక వాతావరణం నెలకొంది. వీధులన్నీ పూలతో అలంకరించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో తోరణాలు, జెండాలు, రంగవల్లులతో శోభాయమానంగా మారింది. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అందరూ కలసి ఆలయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేశారు. హరిపాటలు, భజనలు, వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ పరిసరాలు భక్తి రసంతో నిండిపోయాయి. రిబ్బన్ కట్ చేసి ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆలయానికి చేరుకోగానే గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులతో, పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, భక్తులు జై హనుమాన్ నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి హనుమాన్ మందిరాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, అనంతరం శ్రీ భక్తాంజనేయ,వీర హనుమాన్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పాదాల వద్ద నమస్కరించి గ్రామ ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్థించారు. ప్రత్యేక పూజలు హోమాలు మంత్రోచ్చారణలు ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పఠనం భక్తులను ఆధ్యాత్మికంగా ఉత్సాహపరిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి కొబ్బరికాయలు, పూలు, వాయనాలు సమర్పించారు. ఆలయంలో గంటల మ్రోగుడు, శంఖనాదాలు ఒక పవిత్ర వాతావరణాన్ని సృష్టించాయి. గ్రామీణ ఆధ్యాత్మిక కేంద్రంగా హనుమాన్ మందిరం సరండి గ్రామంలో నిర్మితమైన ఈ హనుమాన్ మందిరం కేవలం ఒక ఆలయమే కాకుండా, గ్రామీణ ఆధ్యాత్మిక కేంద్రంగా మారనుందని గ్రామస్తులు భావిస్తున్నారు. గ్రామానికి వచ్చే భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు కూడా ఇక్కడికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆలయం గ్రామ ఐక్యతకు, సామాజిక సమన్వయానికి ప్రతీకగా నిలుస్తుందని పెద్దలు పేర్కొన్నారు.

# ఈ రెండూ కలసి గ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా

**శివారు చెట్టు నుంచి గ్రామ హృదయం వరకుడ హనుమంతుని ప్రయాణం**

**గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సరండి భక్తాంజనేయ స్వామి మందిరం**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** తరాలు మారాయిఉ కానీ సరండి గ్రామ ప్రజల హృదయాల్లో హనుమంతుడిపై ఉన్న భక్తి మాత్రం చెరగని చారిత్రాత్మక చినురామ ఎప్పటికీ మారలేదు. అదే భక్తి నేడు ఒక చరిత్రగా, ఒక గర్వకారణంగా, ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా అవతరించింది. అలనాటి కాలంలో గ్రామ శివారులోని దైవానురాగి చెట్టు పొరల్లో కొలువై గ్రామాన్ని కాపాడిన వీర హనుమాన్ స్వామి, నేడు గ్రామ హృదయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శాశ్వతంగా కొలువు దీరాడు. ఈ ఘట్టం సరండి గ్రామ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే ఒక అపూర్వ సందర్భంగా నిలిచింది. చెట్టు పొరల్లో వెలసిన దేవుడు ప్రజల హృదయాల్లో నిలిచిన దేవుడు గ్రామ పెద్దలు చెబుతారు. ఆ కాలంలో రహదారులు లేవు సౌకర్యాలు లేవు కానీ విశ్వాసం మాత్రం అపారం. గ్రామ శివారులోని దైవానురాగి చెట్టు వద్ద వెలసిన హనుమంతుని దర్శించుకోవడానికి భక్తులు నడుచుకుంటూ వెళ్లేవారు. పంటలు పండాలని, వ్యాధులు దూరంగా ఉండాలని, కుటుంబాలు క్షేమంగా ఉండాలని స్వామిని వేడుకునేవారు. అనేక సందర్భాల్లో తమ కోరికలు నెరవేరాయని భక్తులు ఇప్పటికీ నమ్మకంతో చెబుతారు. అదే హనుమంతుడు నేడు గ్రామ ప్రజల సంకల్పంతో, శ్రమతో, త్యాగంతో గ్రామంలోనే కొలువుదీరాడు. ఆలయ నిర్మాణం వెనుక ఉన్న ఐక్యత కథ సరండి గ్రామంలో చాలా కాలంగా ఒక శాశ్వత హనుమాన్ దేవాలయం ఉండాలనే కోరిక ఉంది. ఈ కోరిక ఒక్కరోజులో పుట్టినది కాదు. తరతరాల భక్తి ఫలితంగా రూపుదిద్దుకుంది. గ్రామ పెద్దలు ముందుకు వచ్చారు. యువకులు భుజాలు తట్టారు. ఇటుకలు మోసిన చేతుల నుంచీ, ఆలయ ప్రాంగణం శుభ్రం చేసిన చేతుల వరకూ ప్రతి ఒక్కరి చెయ్యి ఈ ఆలయంలో కనిపిస్తుంది. అందుకే గ్రామస్తులు గర్వంగా చెబుతున్నారు ఇది మా ఆలయం మా ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం. వీర హనుమాన్ విగ్రహం శక్తి, శాంతి,కరుణ సమ్మేళనం ఆలయంలో ప్రతిష్ఠించిన వీర హనుమాన్ విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. విగ్రహ రూపకల్పనలో బలం కనిపిస్తుంది భక్తి ప్రతిబింబిస్తుంది. సేవ భావన స్పష్టంగా తెలుస్తుంది. వీరరూపంలో ఉన్నప్పటికీ, హనుమంతుని ముఖంలో ప్రశాంతత, కళ్లలో కరుణ స్పష్టంగా దర్శనమిస్తుంది. ఈ విగ్రహాన్ని దర్శించిన ప్రతి భక్తుడి మనసు తెలియని ఆధ్యాత్మిక అనుభూతితో నిండిపోతుంది. ప్రారంభోత్సవం సరండి గ్రామానికి పండుగ రోజు ప్రారంభోత్సవం రోజున సరండి గ్రామం పూర్తిగా పండుగ శోభను సంతరించుకుంది. ఇళ్లకు తోరణాలు, వీధుల్లో జెండాలు, ఆలయం చుట్టూ భక్తుల సందడి కనిపించింది. వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యేక అభిషేకాలు,హరిపాఠ్, భజనలు అన్నీ నిర్వహించడంతో గ్రామమంతా హనుమాన్ నామస్మరణతో మార్మోగిపోయింది. ప్రముఖులు, ప్రజా ప్రతినిధుల హాజరు. ఈ మహోత్సవానికి పలువురు ప్రముఖులు హాజరై కార్యక్రమానికి మరింత వైభవం చేకూర్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ అఖిల భారతీయ మాలి మహాసంఘ జిల్లా అధ్యక్షుడు మెంగజి, బీసీసెల్ అధ్యక్షుడు జాబురే గణేష్, బంబారా సర్పంచ్ బెండరే కృష్ణ,బంబారా ఉప సర్పంచ్ జాడే సంతోష్, పాల్గొని, ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కేంద్రాలు ఏర్పడితే సామాజిక విలువలు పెరుగుతాయని వారు పేర్కొన్నారు.



# ఎన్నికల సమయంలో దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు బీజేపీ వినతిపత్రం

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగలవరం జిల్లా కలెక్టర్‌ను కలిసి భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోను, జిల్లాలోని పలు ప్రాంతాల్లోను కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ నాయకులపై దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, న్యాయంగా నిర్వహించేందుకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తులా ఆంజనేయులు, రంగ శ్రీశైలం, మల్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అడవి ప్రాంతంలో గాయపడ్డ అరుదైన గుడ్లగూబను గమనిం చి ఫారెస్ట్ అధికారులకు సమా చారం అందించిన పందిర్ల శ్రీనివాస్ అభినందిం చిన అటవీశాఖ అధికారులు

**ఫిబ్రవరి10,సిర్పూర్(టి) నియో జకవర్గం ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ( టి)నియోజకవర్గం లోని కౌటాల మండల కేంద్రంలో ని దట్టమైన అడవిలో గాయాల పాలైన అరుదైన గుడ్లగూబ గమ నించి అడవి శాఖ అధికారులు సమాచారం అందించిన పందిళ్ళ శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరు కున్న సెక్షన్ ఆఫీసర్ తులసీదాస్, బీట్ ఆఫీసర్ శ్రీదేవి సిర్పూర్(టి) ఇన్చార్జి ఎఫ్ఆర్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు వెటర్నరీ దవఖా నకు తరలించి మెరుగైన వైద్యం అందించి అరుదైన గుడ్లగూబను రక్షించిన బీట్ ఆఫీసర్ రవినా వాచర్లు. అరుదైన గుడ్లగూబ అనారోగ్య పరిస్థితిని గమనించి సమాచారం అందించిన స్థానిక వ్యక్తి పందిళ్ళ శ్రీనివాస్ ను అభినందించిన అటవీశాఖ అధికారులు./సిర్పూర్ (టి) ఇంచార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... సిర్పూర (టి)నియోజకవర్గంలోని కాగజ్నగర్ డివిజన్లో అడవి ప్రాంతంలో ఏడు రకాల గుడ్లగూబ జాతులు ఉన్నాయని. ఈ పక్షిని ఇంగ్లీష్ లో బార్న్ ఓల్ అని, తెలుగులో చంద్రముఖ గుడ్లగూబ అంటారని తెలిపారు. ఖవన్యప్రాణులను మరియు వాటి ఆవాసాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్బీవో రవీనా, వాచర్లు పాల్గొన్నారు.



# బొగ్గు గని కార్మికుల శ్రమ వల్లే దేశానికి విద్యుత్తు, వెలుగులు అందుతున్నాయి

- సింగరేణి విశ్రాంతి కార్మికుల సమావేశం
- పెన్షన్ పెంపు, ధర్నాకు హాజరు కావాలని పిలుపు

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి విశ్రాంతి కార్మికుల సమావేశంను హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి మాధవరావు అధ్యక్షత వహించారు. ప్రతినెల ఒకసారి సమావేశాలు నిర్వహించుకోవడం ద్వారా అందరూ కలుసుకోవడం ఆరోగ్యపరంగా, మానసికంగా ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. మార్చి 2026 లో నిర్వహించనున్న పెన్షనర్ల ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బొగ్గు గని కార్మికుల పెన్షన్ పెంచాలని, అలాగే సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ప్రస్తుతం ఉన్న దానికంటే గ్రాంట్‌ను 20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికుల శ్రమ వల్లే దేశానికి విద్యుత్తు, వెలుగులు అందుతున్నాయని, అలాంటి కార్మికులకు న్యాయం చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. బొగ్గు గని కార్మికుల పెన్షన్‌ను వేజ్ బోర్డులో కలపాలని డిమాండ్ చేస్తూ, మార్చిలో జరిగే ధర్నాను



విజయవంతం చేయాలని అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కోశాధికారి నలబాల దామోదర్ మాట్లాడుతూ, మార్చి 10వ తేదీన జరిగే సమావేశంలో వృద్ధుల రక్షణ చట్టం2007పై వివరాలు తెలియజేయడానికి హెల్పేజ్ ఇండియా నుంచి శ్యామ్ అంగీకరించినట్లు తెలిపారు. ఆ రోజున అందరూ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి 60 మందికి పైగా పెన్షనర్లు హాజరై విజయవంతం చేశారు. సమావేశంలో సీ. హెచ్. సదానందం, రాజిరెడ్డి, రామ్మూర్తి, హాసన్, గడ్డం వెంకటేశ్వర్లు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన వారందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై పగడ్బందీ చర్యలు

- మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్
- రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణతో పాటు పోలింగ్ అనంతర ప్రక్రియలకు సంబంధించి అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నామని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా జరిగేలా పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆరు ప్రకాష్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మందమర్రి సీఐ రమేష్, శ్రీరాంపూర్ సీఐ శ్రీలతలతో కలిసి బెల్లంపల్లి, రామకృష్ణపూర్, మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్‌డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని పాఠశాల గదుల వివరాలను అడిగి తెలుసుకున్న డీసీపీ, ఓటర్లు ఓటు వినియోగించే గదుల్లో సరిపడా విద్యుత్ వెలుగు, గాలి వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీటి సదుపాయం తప్పనిసరిగా ఉండాలని



అధికారులకు ఆదేశించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లో భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆర్మ్డ్ గార్డుల నియామకం, సైన్ ఫ్లెక్సీల ఏర్పాటు, కౌంటింగ్ సమయంలో అనుమతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఎన్నికల ఏర్పాట్ల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో నిఘా కొనసాగిస్తుందని డీసీపీ ఏ. భాస్కర్ తెలిపారు.

# మంచిర్యాల జిల్లాలో సీఎం కప్2025 జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు

**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా యువజన & క్రీడల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్2025 (2వ ఎడిషన్) కు సంబంధించిన జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు మంచిర్యాల జిల్లాలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన , క్రీడల అధికారి (డీవైఎస్ఓ) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు వివిధ క్రీడా విభాగాల్లో జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 12న ఆర్చరీ (పారా గేమ్స్), బిల్లియర్డ్స్ & స్నూకర్, కానోయింగ్ & కయాకింగ్, లాన్ టెన్నిస్, మల్లఖంబ్, పికిల్‌బాల్, రోయింగ్, సెయిలింగ్, షూటింగ్, స్క్వాష్, ట్రైయాథ్లాన్, యోగా, క్యారమ్, చెస్, బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్, తైక్వాండో క్రీడల ఎంపికలు మంచిర్యాల పట్టణంలోని డీఎస్ఏ గ్రౌండ్, జెడ్పీహెచ్ఎస్ (బాయ్స్) లో నిర్వహిస్తారు, ఫిబ్రవరి 13న అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, సైక్లింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, జిమ్నాస్టిక్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్కేటింగ్ క్రీడల ఎంపికలు అదే వేదికలో జరుగుతాయని తెలిపారు. ఫిబ్రవరి 14న ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, పారా గేమ్స్, రిక్రియేషనల్ గేమ్స్ ఎంపికలు డీఎస్ఏ గ్రౌండ్, జెడ్పీహెచ్ఎస్ (బాయ్స్), మంచిర్యాల లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అదే రోజున హ్యాండ్‌బాల్, జూడో, కిక్‌బాక్సింగ్, నెట్‌బాల్, వుషూ, ఫెన్సింగ్, కరాటే, ఆట్యా పట్యా క్రీడల ఎంపికలు సింగరేణి హై స్కూల్ గ్రౌండ్, మందమర్రి లో జరుగుతాయని తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు తప్పనిసరిగా వయస్సు ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, క్రీడా అనుభవ సర్టిఫికెట్లు (ఉండినచో) వెంట తీసుకురావాలని సూచించారు.




# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

**ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి : ఐఎఫ్‌టీయూ**

**అసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:** కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డి. చాంద్ పాషా డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అసిఫాబాద్, జనకాపూర్‌లలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం చాంద్ పాషా మాట్లాడుతూ, గతంలో ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ కోడ్‌లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. ఈ చట్టాలు కార్మిక వర్గానికి, ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులకు ఏమాత్రం ఉపయోగపడవని, వారిని కట్టు బానిసలుగా మార్చేందుకే ఉద్దేశించబడ్డాయని ఆరోపించారు. ఇప్పటికే బీజేపీ పాలిత ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తున్న పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. అందువల్ల చట్ట వ్యతిరేకమైన ఈ నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఐక్యంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భవాని, స్వప్న, కమలమ్మ, భాగ్యమ్మ, ఎం. స్వప్న, టి. మౌనిక, అనిత, ప్రమీల, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బండారి తిరుపతి, బాబా, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. తిరుపతి, మండల అధ్యక్షులు, కార్యదర్శులు సమీర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక హక్కుల కోసం రేపు సమ్మె

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తూ 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ సవరణ చట్టం2020ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎన్‌రేగా చట్టాన్ని కొనసాగించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు, కార్మిక వర్గం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరగనున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యవర్గం నిర్ణయించిందని, జిల్లా వ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరంతర ఫాలోఅప్‌తో

- సింగరేణి పెన్షన్ సవరణకు కీలక అడుగు
- పెద్దపల్లి ఎంపీ కృషికి కేంద్రం సానుకూల స్పందన
- యాక్చురియల్ రిపోర్ట్ ఆధారంగా పెన్షన్ పెంపుకు మార్గం



**మంచిర్యాల, 10, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరంతర ప్రయత్నాలకు ఫలితంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సవరణ దిశగా కీలక ముందడుగు పడింది. సింగరేణి పెన్షన్ పెంపుదల అంశంపై కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించడం పట్ల రిటైర్డ్ కార్మికుల్లో ఆశలు చిగురించాయి. సింగరేణి పెన్షన్ సవరణకు యాక్చురియల్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు చేపట్టేందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ జనవరి 6న కేంద్ర బొగ్గు గనుల శాఖకు లేఖ రాసి, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పెంపుతో పాటు యాక్చురియల్ రీఅసెస్మెంట్ నిర్వహించాలని కోరారు. ఈ లేఖకు స్పందించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ అండర్ సెక్రటరీ రూపిందర్ బ్రార్, గతేడాది డిసెంబర్ 22న సీఎంపీఎఫ్ఓ (కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) ట్రస్టీల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమావేశంలో పెన్షన్ నిధుల మూల్యాంకనం చేయడంతో పాటు యాక్చురీని నియమించాలనే కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. నియమించనున్న యాక్చురీ పెన్షన్ పెంపు సాధ్యాసాధ్యాలు, పెన్షన్ నిధుల స్థితి, భవిష్యత్ ఆర్థిక ప్రభావం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించనుంది. ఆ యాక్చురియల్ రిపోర్ట్ ఆధారంగానే సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ సవరణ చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మ ం ా ్ ల ా డ ు త ూ (మాట్లాడుతూ), మాట్లాడుతూ, సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను రూ.10 వేల వరకు పెంచాలనే లక్ష్యంతో శక్తివంచన లేకుండా పోరాటం చేస్తున్నానని తెలిపారు. గతేడాది పార్లమెంట్‌లో పలుమార్లు ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాను, అలాగే కేంద్ర బొగ్గు గనుల శాఖకు లేఖలు రాశాను, నా లేఖపై స్పందించి యాక్చురీని నియమిస్తున్నట్లు కేంద్రం ప్రకటించడం శుభపరిణామం అన్నారు. యాక్చురీ నివేదిక ఆధారంగా పెన్షన్ పెంపు జరుగుతుందని ఆశిస్తున్నానని, సింగరేణి రిటైర్డ్ కార్మికులకు మరోసారి హామీ ఇస్తున్నాను, మీ పెన్షన్ పెరిగే వరకు నా పోరాటం ఆగదని, ఈ విషయంలో మీకు పూర్తి భరోసా ఇస్తున్నాను అని ఎంపీ స్పష్టం చేశారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎన్నికల అధికారి

**బాసర ,ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి) :** బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని మంగళవారం ఎన్నికల అధికారి ఐఎఎస్ కే సత్యనారాయణ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు అనంతరం కే సత్యనారాయణ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ వేద పండితులు ఆశీర్వచనం చేసి ప్రసాదాలను అందించారు వీరి వెంట ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు



# బాసర మండలంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన



92 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**బాసర, ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి) :** బాసర మండల కేంద్రంలో మంగళవారం ముధోల్ నియోజక వర్గ ఎమ్మెల్యే రామారావు పటేల్ రూ.92 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని రూ.20 లక్షల నిధులతో డ్రెయిన్ నిర్మాణం, రెండు అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు, అలాగే రూ.21 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సరస్వతి అమ్మవారి ఆలయ ఆవరణలో రూ.7 లక్షల నిధులతో త్రాగునీటి (డ్రింకింగ్ వాటర్) పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కిర్గుల్‌ఖ



గ్రామంలో పాఠశాల విద్యార్థుల భద్రత దృష్ట్యా రూ.10 లక్షల నిధులతో ప్రహరీ గోడ నిర్మాణానికి, మహిళల సంక్షేమం కోసం రూ.10 లక్షల నిధులతో మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఉప సర్పంచ్ సయ్యద్ అలీ అధికారులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లాలో నేడు ప్రత్యేక సాధారణ సెలవు



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు 11 న ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ హరిత మంగళవారం తెలిపారు. ఎన్నికల రోజున ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. పోలింగ్ రోజున విధులు నిర్వహించని ప్రభుత్వ ఉద్యోగులు ఈ ప్రత్యేక సాధారణ సెలవును సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా ఓటు వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఎన్నికల ద్వారా ప్రజల అభిప్రాయం పాలనలో ప్రతిబింబిస్తుందని ఆమె తెలిపారు. అందువల్ల ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి అర్హత గల ఓటరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ హరిత వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా చేపట్టామని, ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆమె కోరారు. ప్రజలు సహకరించి ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ నాయకులఅధికారుల మధ్య వాగ్వాదం

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి):** మంచిర్యాల నగరంలోని 53వ డివిజన్‌లో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా చేపట్టిన తనిఖీల సమయంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నివసిస్తున్న అపార్ట్మెంట్‌లో పోలీసులు సాధారణంగా తనిఖీలు నిర్వహించగా ఈ సంఘటన జరిగింది.ఎన్నికల నిబంధనల ప్రకారం అక్రమకార్యకలాపాలు జరుగుతున్నాయానగదు, మద్యం లేదా ఇతర నిషేధిత వస్తువులు ఉన్నాయా?అనే కోణంలో పోలీసులు అపార్ట్మెంట్‌లో పరిశీలన చేపట్టారు.ఈతనిఖీల సమయంలో అక్కడ కొంతమంది పార్టీ కార్యకర్తలు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు అప్రమత్తమయ్యారు.ఈఘటనపై స్పందించిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు,ఆయన తనయుడు విజిత్ రావు పోలీసు అధికారులతో పాటు మండల తహసీల్దార్ రఫతుల్లా హుస్సేన్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం.ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ పోలీసులు అధికారులు అందరూ కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు,అభ్యర్థులకు సమానంగా తనిఖీలు నిర్వహించడం సర్వసాధారణమని అధికారులు స్పష్టం చేశారు. చట్టం ముందు ప్రతి పౌరుడు సమానమేనని,ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు తావు లేకుండా నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు.ఈ ఘటనతో కొంతసేపు అపార్ట్మెంట్ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ, అధికారుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**బాసర, ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి ):** బాసర మండల కేంద్రంలో మంగళవారం ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పటేల్ పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు మైలాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయలు తో మురుగు కాలువ పనులను మరియు బాసరలోని పోచమ్మ గల్లి శారద నగర్ కాలనీలలో అంగన్వాడి కేంద్రాలను ఆలయం వద్ద మంచినీటి సౌకర్యం తదితర పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఉప సర్పంచ్ సయ్యద్ అలీ కృష్ణ పరమేష్ సాయిలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఖానాపూర్ లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్



## 144 సెక్షన్ అమలు శాంతియుత ఎన్నికలకు భరోసా ఏ ఎస్ పి ఉపేంద్ర రెడ్డి

**ఖానాపూర్, ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నిర్మల్ జిల్లా ఏఎస్పి ఉపేంద్ర రెడ్డి సారధ్యంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ జరిగింది ఎన్నికల్లో ఓటర్లు ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోను కాకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలకు భరోసా కల్పించేలా పట్టణంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ (కవాతు) నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల దూరం వరకు సెక్షన్ 144 అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో గుంపులు గుంపులుగా చేరకూడదని, టెంట్లలో నలుగురికంటే ఎక్కువ మంది ఉండరాదని సూచించారు. పార్టీ కండువాలు పార్టీని సూచించే కలర్ కండువాలు కప్పుకుని ప్రచారం చేయడం నిషేధమన్నారు ఓటర్లను



ప్రభావితం చేసే చర్యలు తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల నిర్వహణకు 80 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చేసామన్నారు .ఈ కార్యక్రమంలో సీఐ అజయ్ కుమార్, ఎస్సై రాహుల్ గైక్వాడ్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు పట్టణంలోని ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించి ప్రజల్లో భద్రతా నమ్మకాన్ని పెంపొందించారు.

# బాసర గోదావరి నది వద్ద స్వచ్ఛభారత్

**బాసర, ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి):** బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రంలో గల గోదావరి నది వద్ద ఆలయ ఈవో అంజనదేవి ఏ ఈ ఓ గంగా శ్రీనివాస్ సూపర్డెంట్ శివరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు పుష్కర ఘాట్ల పరిసరాలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు పాత బట్టలు ముళ్ళపోదలను సిబ్బంది తొలగించారు నదిని కలుషితం చేయకుండా భక్తులు పుణ్య స్నానాల సమయంలో సబ్బులు షాంపులు వాడకూడదని ఈవో విజ్ఞప్తి చేశారు పరిసరాల శుభ్రతపై భక్తులకు అవగాహన కల్పించారు





# మహాలక్ష్మి ఆలయానికి సిసి రోడ్డు

**బాసర, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** బాసర మండల లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగంగా సుమారు ఐదు లక్షల వ్యాయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు సర్పంచి వెంకటేష్ గౌడ్ వి డి సి అధ్యక్షుడు నుకం లింగారావు పూజలు చేసి పనులను ప్రారంభించారు భక్తుల సౌకర్యార్థం నాణ్యతతో పనులను చేపడతామని దాతలు సురేందర్ రెడ్డి రమణారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# 13న బాసర అమ్మవారి హుండీ లెక్కింపు

**బాసర , ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి):** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలు నగదును ఈనెల 13వ తేదీన లెక్కించనున్నట్లు ఈవో అంజనాదేవి తెలిపారు ఆలయ ప్రాంగణంలోని 150 రూపాయల అక్షరభ్యాసం మండపంలో ఉదయం 9 గంటల నుండి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది లెక్కింపులో ఆలయ సిబ్బందితోపాటు వాగ్దేవి లేబర్ సొసైటీ సభ్యులు బ్యాంక్ అధికారులు పోలీసులు మరియు సేవాసమితి భక్తులు పాల్గొంటారని ఆలయ ఈవో పేర్కొన్నారు

# కాలనీలో డ్రైనేజీ సిసి రోడ్డును నిర్మించాలి



**బాసర, ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి):** బాసర మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఐదవ వార్డు గణేష్ నగర్ కాలనీలో సమస్యలపై స్థానికులు గలమెత్తారు గత కొనేండ్లు గా సరైన డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్డు లేక కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నామాని పేర్కొంటూ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ వార్డ్ మెంబర్ కృష్ణ జాదవ్ కు వినతిపత్రం అందజేశారు వర్షాకాలంలో రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని మురుగునీరు నిలువ ఉండి వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు

# పరీక్షా అంటే భయం వద్దు



**బాసర, ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి):** బాసర మండల కేంద్రంలో మంగళవారం జెడ్పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సును నిర్వహించారు ఎంఈఓ మైసజీ మాట్లాడుతూ పరీక్షల పట్ల బాయాన్నివిడి ఆత్మవిశ్వాసంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు 10వ తరగతి జీవితంలో కీలక మలుపు అని ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు క్రమశిక్షణతో కూడిన ప్రణాళికే విజయానికి మార్గమని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మై సాజి ప్రధానోపాధ్యాయుడు నరసయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# ఘనంగా జగదాంబ దేవి 9 వ వార్షికోత్సవ గుడి పూజ


**నేరడిగొండ, ఫిబ్రవరి 10 ( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని బొరిగాం గ్రామంలో జగదాంబ దేవి తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా నిర్వహించే సంప్రదాయ గుడి పూజ మంగళవారం భక్తిశ్రద్ధలతో పూజ ఘనంగా నిర్వహించారు.గ్రామస్తుల ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలో భక్తిభావం వెల్లివిరిసి, గ్రామంలో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఆనవాయితీ ప్రకారం గ్రామంలోని ప్రతి కుటుంబం ఆలయ ప్రాంగణానికి చేరుకుని జగదాంబ దేవి, సంత్ సేవాలాల్ మహారాజ్, రామారావు మహారాజ్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని, గ్రామానికి ఎటువంటి అపాయాలు, చీడపీడలు కలగకుండా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శాంతి పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ గుడి పూజ ప్రత్యేకతగా ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న గ్రామస్తులు సైతం ఈ



సమయంలో తప్పనిసరిగా గ్రామానికి చేరుకుని పూజల్లో పాల్గొన్నారు.అందరూ ఒకేచోట చేరి పూజలు నిర్వహించడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బొరిగాం గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్‌తో పాటు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని పూజలను విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

# ఈనెల 20 వరకే పత్తి కొనుగోలు - సిసిఐ

**నేరడిగొండ ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలో ప్రభుత్వం సిసిఐ ఆదేశాల మేరకు కుమారి ఏఈఓ ఆర్ సాయి కీర్తన తెలిపిన వివరాల ప్రకారం సిసిఐ పత్తి కొనుగోలు ఈనెల 20 వరకు మాత్రమే కొనసాగుతుంది. అని అలాగే సిసిఐ వారి కొత్త హాప్ కప్స్ కిషన్ నందు రిజిస్ట్రేషన్ ప్రక్రియ గత నెల 16వ తేదీ వరకే ముగిసింది అని తెలిపారు. కావున కపాస్ కిషన్ హాప్ నందు నమోదు చేసుకున్న పత్తి రైతులు మాత్రమే మద్దతు ధర పొందుతారని ఇందుకోసం 20/02/2026 లోపు తమ దగ్గరలోని సీసీఐ కొనుగోలు కేంద్రంలో పైన తెలిపిన యాప్ లో స్లాట్ బుక్ తీసుకొని త్వరగా పత్తిని విక్రయించుకోవాలని సిసిఐ వారు తెలిపారు. కొత్తగా కిషన్ హాఫ్ లో రైతులు ఎవరూ కూడా నమోదు చేయరాదని తెలిపారు.



# ఎన్నికలకు పోలింగ్ సామాగ్రి పంపిణీ

**ఖానాపూర్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ మున్సిపల్ ఎన్నికలు బుధవారం జరగనున్నా యి దీనికోసం పట్టణంలో గల 12 వార్డులకు 25 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ ఎన్నికల అధికారి సుందర్ సింగ్ తెలిపారు మంగళవారం మధ్యాహ్నం పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సామాగ్రి పాటు బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు ఇతరత్రా పలు రకాల స్టాప్లర్ పెన్నులతో సహా పోలింగ్ స్టేషన్ల వారీగా సిబ్బందికి అప్పగించామని తెలిపారు సుమారు 400 మంది పోలీస్ సహా ఇతర ఎన్నికల సిబ్బంది కి సరఫరా చేసామన్నారు పోలింగ్ బూతుల్లో పటిష్టమైన పోలీస్ తో పాటు పూర్తిస్థాయి భద్రత ఓటర్లు ఓటు హక్కు వినియోగించేందుకు వసతులు కల్పించామన్నారు మొత్తం 125 మంది ఎన్నికల సిబ్బందితోపాటు 40 మందిని అదనం పోలీస్ పోలింగ్ సిబ్బందిని ఉంచామన్నారు 100 65 మంది పోలింగ్ ఎన్నికల అధికారులు అసిస్టెంట్ ఎన్నికల అధికారులు ఇతర సిబ్బంది ఉన్నారన్నారు ఇందులో 25 మంది పోలింగ్ ఆఫీసర్లు 25 మంది అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు మరో 75 మంది హాయ్ అక్క పోలింగ్ సిబ్బంది నీ కల్పించమన్నారు ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వారిగా సిబ్బందిని పోలింగ్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సెల్ఫీ పంపించామన్నారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జీవరత్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ తాసిల్దార్ సుజాత రెడ్డి పాల్గొన్నారు





# తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 10ప్రజా జ్యోతి:** మండలంలోని మునిపెల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని మంగళవారం రోజున నిర్వహించారు.సాధారణ పౌరునికి బ్యాంక్ లావాదేవీల అవసరం,బ్యాంక్ అకౌంట్ ప్రాధాన్యత,ఆన్ లైన్ బ్యాంకింగ్,మొబైల్ బ్యాంకింగ్,పొదుపు ఆవశ్యకత, వ్యవసాయ,వ్యక్తిగత,గృహ రుణాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఆన్ లైన్ ఆర్థికపరమైన మోసాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేడిపెల్లి సునీత గంగాధర్,ఉప సర్పంచ్ నూతికాడి రంజిత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి అరుణ,బ్యాంక్ మేనేజర్ రాజ శేఖర్ ,ఎల్ డి ఎం రాంగోపాల్,సిబ్బంది మరియు మహిళా సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సీఎం కప్ ఆటల పోటీల్లో జామ్ గురుకుల విద్యార్థినుల భళా

**సారంగాపూర్,ఫిబ్రవరి 10.ప్రజా జ్యోతి:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సీఎం కప్ ఆటల పోటీల్లో జామ్ విద్యార్థినుల ప్రతిభ చాటారు. ఫిబ్రవరి 7 నుండి 9 వరకు సీఎం కప్ క్రీడా పోటీలు వాసవి వరల్డ్ పాఠశాల నిర్మల్ లో జరిగాయి. పోటీలలో జాం విద్యార్థినిలు వివిధ క్రీడలలో పాల్గొని తమ సత్తా చాటారు.విద్యార్థినిలు జిల్లాస్థాయి నందు జావలిన్ త్రో, కిక్ బాక్సింగ్,బాక్సింగ్ లలో ముగ్గురు బంగారు పథకాలు,క్యారం,కిక్ బాక్సింగ్,కబడ్డీ,కోకో లో వెండి పథకాలు సాధించారు.జావలిన్ త్రో, కిక్ బాక్సింగ్,బాక్సింగ్ ఆత్య పాత్య, బాల్ బ్యాట్మెంటన్, హ్యాండ్ బాల్ పోటీలకు 17 మంది విద్యార్థినిలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.వీరిని వారి తల్లిదండ్రులను ,పీఈటి సుస్మిత, పిడి సుప్రియ లను కళాశాల ప్రిన్సిపల్ బి సంగీత అభినందించారు.

# వరల్డ్ విజన్ సేవలు సమాజానికి ఉపయోగం



**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:** మండలంలోని వరల్డ్ విజన్ సంస్థ ద్వార అందిస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగం అని మునిపెల్లి సర్పంచ్ సునీత గంగాధర్ అన్నారు. మంగళవారం రోజున ఆ సంస్థ అద్వర్యంలో 103 మంది బాల,బాలికలకు టీషర్టులు,లెగ్గిన్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సంస్థ ఆద్వర్యంలో గ్రామంలోని పేద కుటుంబాలకు,అంగన్వాడీ కేంద్రంలో ఉన్న చిన్నారులకు,ఇతరులకు అనేక రకాలుగా లబ్ది చేకూరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూతికాడి రంజిత్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, కార్యదర్శి అరుణ,వరల్డ్ విజన్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి






**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ న్నారు. మున్సిపల్ ఎన్నికల ని ర్వాహణ లో భాగంగా స్థానిక టీటీడీసి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపి ణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవా రం పరిశీలించారు. ఎన్నికల విధులకు హాజరైన ప్రిసైడింగ్ అధికారులు (పిఓలు), సహా య ప్రిసైడింగ్ అధికారులు (ఎ పిఓలు)కు పలు సూచనలు చేస్తూ, సామగ్రి పంపిణీ ప్రక్రియ ను స్వయంగా పర్యవేక్షించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధు ల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బ్యా లెట్ బాక్సులు, పేపర్ సీల్స్, స్టే షనరీ కిట్‌లను స్వీకరించే సమ యంలోనే సిబ్బంది క్షుణ్ణంగా త నిఖీ చేయాలని, లోపాలు గమ నించినట్లయితే వెంటనే ఉన్న తాధికారుల దృష్టికి తీసుకు రా వాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది కేటాయించిన వాహ నాల్లో సకాలంలో పోలింగ్ కేం ద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం డైరీలు, రిజిస్టర్లు, సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను నిబంధన ల ప్రకారం స్వీకరించేందుకు రిసెప్షన్ కౌంటర్లను పకడ్బందీ గా సిద్ధం చేయాలని ఆదేశించా రు. రాష్ట్ర ఎన్నికల సంఘం ని బంధనల అమలులో ఎలాంటి అజాగ్రత్త వహించినా లేదా వి ధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చ ర్యలు తప్పవని హెచ్చరించా రు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రి యను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పా ట్లు చేసినట్లు తెలిపారు. పోలిం గ్ సిబ్బంది తమ బాధ్యతలను నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వర్తించాలని సూచిం చారు. ప్రతి దశలో చెక్‌లిస్టుల ను అనుసరిస్తూ సామగ్రి స్వీక రణ, పోలింగ్ నిర్వహణ, రిసెప్ష న్ ప్రక్రియలను క్రమబద్ధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. శాంతియుత, స్వేచ్ఛాయుత ఎ న్నికల నిర్వహణకు అన్ని విభా గాలు సమన్వయంతో పనిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీ లకులు హనుమంతు నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదన పు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మ ణ్, మున్సిపల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 18 న జిల్లాలో సేవాలాల్ మ హారాజ్ జయంతి వేడుకలు

18 న జిల్లాలో సేవాలాల్ మ హారాజ్ జయంతి వేడుకలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి):** బంజారాల ఆరాధ్య దైవం, ఆ ధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతి వే డుకలను ఈ నేల 18 న అధి కారికంగా నిర్వహించడం జరు గుతుందని, జిల్లావ్యాప్తంగా ఘ నంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జయంతి ఏర్పా ట్లపై ఆయన సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన జయంతి వేడుకలను గౌరవప్రదంగా ని ర్వహించడం ప్రతి ఒక్కరి బా ధ్యత అని తెలిపారు. ఈ నెల 18 న జిల్లాకేంద్రంతో పాటు అ న్ని మండల కేంద్రాల్లో అధికారి కంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గిరిజన తండాల నుంచి భక్తు లు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ముం దస్తుగా అన్ని ఏర్పాట్లు చేయా లని అధికారులను ఆదేశించా రు. వేడుకల ప్రాంగణాల్లో తా గునీరు, పారిశుధ్యం, మరుగు దొడ్లు, నిరంతర విద్యుత్ సర ఫరా వంటి ప్రాథమిక సదుపా యాలు కల్పించాలని పేర్కొ న్నారు. భక్తులకు ఎలాంటి ఇ బ్బందులు తలెత్తకుండా పోలీ స్ శాఖ పటిష్ట బందోబస్తు ఏ ర్పాటు చేయాలని, ట్రాఫిక్ రద్దీ నివారణకు అవసరమైన మ ళ్లింపులు చేపట్టాలని సూచిం చారు. పార్కింగ్ ఏర్పాట్లు ఉం డేలా చర్యలు చేపట్టాలని సూ చించారు. అత్యవసర పరిస్థి తులను దృష్టిలో ఉంచుకుని వైద్యశాఖ ప్రత్యేక వైద్య శిబిరా లు ఏర్పాటు చేసి, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉంచాలని ఆ దేశించారు. సేవాలాల్ మహారా జ్ బోధనలు, ఆయన సమాజ సేవలను యువతకు తెలియ జేసేలా సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించాలని సూ చించారు. అనంతరం సేవాలా ల్ జయంతి వేడుకలకు సంబం ధించిన పోస్టర్ ను అధికారుల తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఐటిడిఏ పీఓ యువరాజ్ మార్మాట్, గిరి జన సంక్షేమ శాఖ, పోలీస్ శాఖల అధికారులు, బంజారా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



# ఎన్నికల నేపథ్యంలో పట్టణం లో భారీ ఫ్లాగ్ మార్చ్



**నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**పాల్గొన్న వందమంది స్పెషల్ పార్టీ బలగాలు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో ప్రజలు నిర్భయంగా, స్వే చ్ఛగా ఓటు హక్కును వినియో గించుకునేలా ఆదిలాబాద్ పట్ట ణంలోని బొక్కలగూడ, అబ్దు ల్లా చౌక్, ఖానాపూర్, అంబేద్క ర్ నగర్, ప్రాంతంలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వ ర్యంలో విస్తృత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మా ర్చ్‌లో 100 మంది స్పెషల్ పార్టీ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొని ప్రధాన వీధుల్లో మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ ఓటర్లు ఎలాంటి భయాం దోళనలకు గురికాకుండా నిర్భ యంగా ఓటు హక్కును విని యోగించుకోవాలని సూచించా రు. డబ్బు, మద్యం, బహుమ తులు వంటి ఎలాంటి ప్రలో భా లకు లొంగవద్దని, ప్రశాంత వా తావరణంలో ఎన్నికలను విజ యవంతం చేయడంలో పోలీ సులకు సహకరించాలని కోరా రు. అలాగే సోషల్ మీడియా వేదికలలో రెచ్చగొట్టే వ్యాఖ్య లు, అసత్య ప్రచారాలు చేయ రాదని హెచ్చరించారు. ఇలాం టి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీ సుకుంటామని తెలిపారు. ఎ న్నికల సందర్భంగా ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు స మాచారం అందించాలని ప్రజ లను కోరారు. ప్రశాంతమైన ఎ న్నికల నిర్వహణ కోసం జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భ ద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎ స్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక ఐపిఎస్, శిక్షణ ఐపి ఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎ ల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీ ల్ కుమార్, ఎం ప్రసాద్, ఎస్సై లు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికకు పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి





**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నిక లకు జిల్లా పోలీసు వ్యవస్థ పక డ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ తెలియజేశారు. జిల్లా కేంద్రం లో గల మున్సిపా లిటీ పరిధిలో 49 వార్డులలో ఎన్నికలు జరగనుండగా, అం దులో 14 రూట్లుగా విభజించి, 62 పోలింగ్ లొకేషన్స్, 216 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యా ప్తంగా 1000 మంది పోలీసు సి బ్బందితో పటిష్టమైన బందోబ స్తును ఏర్పాటు చేయడం జరి గింది అని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా ఎస్పీ స్వయంగా పట్టణంలోని పలు సమస్యా ఆత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మా ర్చ్ లు నిర్వహించి, ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి నిర్భయంగా ఓటు హ క్కును వినియోగించు కోవాల ని, ప్రలోభాలకు గురి కాకూడ దని తెలిపారు. మంగళవారం నుండి పోలింగ్ స్టేషన్ ల పరిధి లో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుంద ని, ప్రజలు గుమ్మిగూడి ఉండ కుండా, గొడవలకు అల్లర్లకు దా రి తీయకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించు కొని, ఇళ్లకు చేరుకోవాలని తెలి పారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించేటటువంటి వారిని, ఎన్నికల్లో గొడవలు సృ ష్టించే వారిని 200 మందిని బైండోవర్ చేయడం జరిగింద న్నారు. ఎన్నికల నేపథ్యంలో జి ల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాలను సేఫ్ డిపా జిట్ చేయడం జరిగిందన్నారు. ఈ బందోబస్తు లో 53 మంది ఫారెస్ట్, టిజిఎస్పి, ఏసీబీ, జైళ్ల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఎలక్ట్రి సిటీ, ఆర్టిసి, సిబ్బంది పాల్గొం టున్నట్లు తెలిపారు. మున్సి పాలిటీ ఎన్నికలలో 35 క్రిటిక ల్ పోలింగ్ లొకేషన్స్ ఉండగా అందులో ప్రత్యేకంగా 40 సీఐ ఎస్ఐ స్థాయి అధికారులచే స్టా టిక్ ఫోర్స్ తో, స్పెషల్ పార్టీ బ లగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బం దోబస్తు ప్రక్రియలో పోలింగ్ స్టే షన్లో, 14 రూట్ మొబైల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకిం గ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేలా పటిష్ట మైన చర్యలు చేపట్టినట్లు తెలి పారు. ఈ బందోబస్తు లో ము గ్గురు అదనపు ఎస్పీలు, 3 డి ఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సి బ్బంది, హోంగార్డ్స్, రిజర్వు సి బ్బంది, సాయుధ సిబ్బంది, స్పె షల్ పార్టీ బలగాలచే బందోబ స్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 10 వార్డులకు ఒక అదనపు ఎస్పి, డిఎస్పి స్థాయి అధికారులచే ప్రత్యేకంగా పర్య వేక్షణ కొనసాగుతుందని తెలి పారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్ష న్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధన లు ఉంటాయని వాటిని పాటిం చాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలి పారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధిం చిన వాటికి అనుమతులు ఉం డవని తెలిపారు. పోలింగ్ కేం ద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహక రించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి సా యంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అను మతి ఇస్తారని తెలిపారు. త మ వెంట ఓటర్ ఐడి కార్డుల ను, గుర్తింపు కార్డులను తెచ్చు కోవాలని,వాట్సాప్ లో సోషల్ మీడియా లో ఇతరులకు రెచ్చ గొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రచారాలు ముగిసి న సందర్భంలో బయట వ్యక్తు లు గ్రామాలలో ఉండరాదు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసుల కు తెలియజేయాలని, గొడవ లకు, అల్లర్లకు పాల్పడకూడ దు. ఎన్నికలు పూర్తయిన త ర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రో జులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి. టపాకాయలు పేల్చరాదు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసు ల పట్ల ధైర్యం నమ్మకం పెం పొం దించేందుకు కృషి చేయ డం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా ప్రశాంతమైన వాతావ రణంలో ఎన్నికలు పూర్తి చే యడానికి జిల్లా పోలీస్ యం త్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఎలాంటి సమాచా రం అయినా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చు అదేవిధంగా డబ్బు, మద్యం, బహుమతు లు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమాచారం అందించాలి, పోలీసులు వారి పై కఠిన చర్యలు తీసుకుంటార ని తెలిపారు.

### 49 వార్డుల సంక్షిప్త సమా చారం

62 పోలింగ్ లొకేషన్స్, 35 క్రిటి కల్, 27 సాధారణ పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయి. వెయ్యి మంది పోలీసు సిబ్బంది,14 రూట్స్,200 మంది బైండోవర్.

20 ఆయుధాల డిపాజిట్. 10 వార్డులకు ఒక అదనపు ఎస్పీ, డిఎస్పి స్తాయి అధికారిచే పర్యవేక్షణ. మున్సిపల్ ఎన్నికలలో 86 కేసులు నమోదు. 80 మద్యం కేసులలో 378 లీటర్ల మద్యం, రూ 6,19,647 /- విలువ గల మద్యం స్వాధీనం. 29,90,000 నగదు లభ్యం. 5 ఫ్లయింగ్ స్క్వాడ్, 5 స్టాటిక్ చె క్పోస్టులు ఏర్పాటు. డిస్ట్రి బ్యూషన్, రిసెప్షన్, పోలింగ్ కు వేరువేరుగా బందోబస్తు. 150 మంది సాయుధ సిబ్బంది. 40 మంది సీఐ ఎస్ఐ స్థాయి అధి కారిలచే స్టాటిక్ ఫోర్స్. 100 స్పెషల్ పార్టీ బలగాలచే ప్రత్యే క బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు ఎస్ పి వివరించారు.



## మహిళా సమాఖ్య సంఘ భవనానికి భూమి పూజ

**నేరడిగొండ ఫిబ్రవరి 10( ప్రజాజ్యోతి):** కుమారి గ్రామంలో మహిళసమైక్య భవన నిర్మాణానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నిధుల కింద రూ. 10,00,000 వ్యయంతో మంజూరు కావడం జరిగింది. ఈ నిధులతో మహిళల అవసరాల కోసం మహిళసమైక్య భవన నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించబడతాయని, ఈ కార్యక్రమంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడెపు రవి, పాల్గొని మాట్లాడుతూ, మహిళల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహిళలు ఆర్థికంగా మరియు సామాజికంగా ఎదగడానికి ఇటువంటి భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మహిళసమైక్య భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, శిక్షణ తరగతులు మరియు వివిధ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలు కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ మంజూరు పై కుమారి మహిళా సమైక్య గ్రూపులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఆడెపు. రవి, పంచాయతీ కార్యదర్శి దత్త హరి, పి ఆర్ జె ఈ, రాథోడ్ దినేష్, వార్డు సభ్యులు వొర్స సాయికిరణ్, నందడెపు. రవి, మహిళా సంఘం సభ్యులు కీర్తన గౌడ్, అత్రం నీలా, టీ.లలిత, టీ.కళ్యాణి, కారోబార్ రాజు, మల్టీ వర్కర్లు. జి. గంగయ్య, బి. లాస్మన్న తదితరులు ఉన్నారు.

## బ్యాలెట్ బాక్సుల్లో నేడు అభ్యర్థుల భవితవ్యం భద్రం

**ఖానాపూర్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా లోని నిర్మల్, బైంసా, మున్సిపాలిటీలతోపాటు, ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీలో 12 వార్డులకు కౌన్సిలర్ ఎన్నికలు నేడు బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం5 గంటల వరకు పోలింగ్ జరగనున్నాయి దీనికోసం ఎన్నికల అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది అనేక చర్యలు తీసుకొని సిద్ధం కాగా ఆయా అధికార కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ బి ఆర్ ఎస్ లకు చెందిన 36మంది, 12 మంది చొప్పున చేత గుర్తు, కమలం,కారు గుర్తులు, కాగా బీఎస్పీ నుండి 2ఏనుగు గుర్తు ఎంఐఎం గాలిపటం పార్టీలతో2 తోపాటు 12 వార్డుల్లో 18 మంది స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం కౌన్సిలర్లు 56 మంది ఓటర్ల చేతిలో ఓటు తీసుకొని బాక్సులలో భద్రం చేసి 13 ఫిబ్రవరి శుక్రవారం కౌంటింగ్ ద్వారా భవితవ్యం చేర్చుకొని అదృష్టాన్ని తేల్చుకొనున్నారు మొత్తం 14 రోజుల ప్రక్రియ లో అభ్యర్థుల కసరత్తు టికెట్ల కేటాయింపు నామినేషన్ల ఉపసంహరణలు అనంతరం 3న గుర్తుల కేటాయింపు తో పాటు పోటా పోటీగా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు రితిప్రాథోడ్ ఖానాపూర్ అసెంబ్లీ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జాన్సన్ నాయకులు పోటా పోటీగా ప్రచారాలతో పాటు బాహాటంగా విమర్శలు పార్టీలపరంగా అభివృద్ధి,హామీలపై ఆరోపనలు విమర్శలు చేసిన వాటిని బీఎస్పీ ఎంఐఎం హామీలు. స్వతంత్ర అభ్యర్థుల సొంత మేనిఫెస్టో హామీలు ఇచ్చినవన్నీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగిసిపోగా సోమ మంగళవారాల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు నయాన భయాన ఇచ్చుకుంటూ ఇంటింటా తిరిగిన కష్టం నష్టం తీరుతుందా అదృష్టాన్ని కలిసిపెట్టనుందా? నేటి ఫిబ్రవరి 11 బ్యాలెట్ బాక్సుల్లో ఓటర్లు బంధించిన వాటిని సాయంత్రం 5 తర్వాత ఎన్నికల అధికారులు సీజ్ చేసి బ్యాలెట్ బాక్స్ లను జిల్లా కేంద్రాల్లో భద్రం చేసి 13న ఉదయం అభ్యర్థుల ఏజెంట్ల అధికారుల సమక్షంలో ఓపెన్ చేసి భవితవ్యాన్ని లెక్కింపుతో అభ్యర్థుల అదృష్టాన్ని తేల్చనున్నారు అప్పటివరకు పోటీలో ఉన్న అభ్యర్థులు ఉత్కంఠతో సాగుతూ జయాపజయాలపై చర్చలు బెట్టింగులు చేసుకొని ఫలితాలను కాంక్షించడానికి వేచి చూడాల్సిందేనని పరిశీలకును భావిస్తున్నారు .

# రెండు గంటల్లో ఛేదించిన దొంగ తనం కేసు, నిందితుడి అరెస్ట్



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి):** జైనథ్ మండలంలో జరిగిన ఇంటి దొంగతనం కేసును జైన థ్ పోలీసులు రెండు గంటల్లోనే ఛేదించి, దొంగిలించిన బంగా రు, వెండి ఆభరణాలను 100 శాతం తిరిగి స్వాధీనం చేసుకు న్నారు. ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివ రాల ప్రకారం, సాత్నాల మండ లం కెనాల్ మేడిగూడ గ్రామా నికి చెందిన నిందితుడు గుమ్మ డి రవీందర్ (32) కూలి పని చేస్తూ మద్యానికి బానిసై ఖర్చు ల కోసం డబ్బులు అవసరమై అదే గ్రామంలో నివసించే బర పటి వెంకటి ఇంటిని లక్ష్యంగా చేసుకొని దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో నిందితుడు ఇంటిలోకి చొరబడి బీరువా తాళం తీసి అందులో ఉన్న బంగారు, వెండి ఆభర ణాలను దొంగలించి తన ఇంటి వద్ద మట్టిలో దాచిపెట్టాడు. దొంగతనం విషయం వెలుగు లోకి రావడంతో వెంటనే జైనథ్ పోలీస్ స్టేషన్ లో 34/2026 అండర్ సెక్షన్ 331(3),305 బి ఎన్ఎస్ కింద కేసు నమోదు చే సి, వెంటనే రంగంలోకి దిగిన జై నథ్ పోలీసులు గ్రామంలో వి చారణ చేపట్టి అనుమానాస్ప దంగా ప్రవర్తిస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిం చగా దొంగతనం చేసినట్లు వి చారణలో తేలిందని అన్నారు.దఅనంతరం అతని ఇంటి సమీ పంలో మట్టిలో దాచిన ఆభర ణాల డబ్బాను వెలికితీసి తిరి గి స్వాధీనం చేసుకున్నారు.

**స్వాధీనం చేసిన ఆభరణాల్లో**

బంగారు ఆభరణాలు సుమా రు 3½ తులాలు వెండి ఆభర ణాలు సుమారు 50 తులాలు రాగి వస్తువులు సుమారు 8 తులాలు మొత్తం దొంగలించిన వస్తువులు విలువ రూ 5,04,5 00/- ఈ దొంగతనం కేసును రెండు గంటల్లోనే ఛేదించి, దొం గిలించిన ఆస్తిని 100 శాతం రి కవరీ చేసిన జైనథ్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ అభినందిం చారు. ప్రజల భద్రత కోసం ఇదే విధంగా అప్రమత్తంగా పని చే యాలని సూచించారు.ప్రజలు తమ ఇళ్లలో విలువైన వస్తువు లను భద్రంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచా రం అందించాలని పోలీసులు సూచించారు. ఈ కేసును చే దించడంలో కీలకపాత్ర పోషిం చిన జైనథ్ సిఐ జి శ్రావణ్ ను మరియు సిబ్బందిని జిల్లా ఎ స్పీ ప్రత్యేకంగా అభినందించా రు.

# అధికార బిజెపి, కాంగ్రెస్ పార్టీ లకు పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి):** అదిలాబాదులో పోలీసులు అ ధికార కాంగ్రెస్, బిజెపి పార్టీల కు తొత్తులుగా, ఏజెంట్లు గావ్య వ్యహరిస్తున్నారని మాజీ మం త్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అ ధ్యక్షుడు జోగు రామన్న ఆరో పించారు. మంగళ వారం మా వల మండల కేంద్రములో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో మహిళలకు ఇ చ్చిన రెండు సంవత్సరాల్లో 2 500 ఇవ్వలేని, ఈ కాంగ్రెస్ ప్ర భుత్వానికి మీ ఓటుతో బుద్ధి చెప్పాలని అలాగే, పోలీసులు కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల మ ధ్య నలిగిపోతూ కేవలం బి ఆ ర్ ఎస్ పార్టీ నాయకులపై కేసు లు పెట్టడం సమంజసం కాదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. టిఆర్ఎస్ నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి కేసు లు లేనప్పటికీ బైండోవర్ చేస్తు న్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలలో ఎందరో మం ది రౌడీ షీటర్లు ఉన్నప్పటికీ వా రిని ఏమాత్రం బైండోవర్ చేయ కుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను బైం డోవర్ చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఓటరు మహాశ్రయులకు బి ఆ ర్ఎస్ పార్టీని అఖండ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. అ లాగే ఒకపక్క రైతులుపంటలు నష్టపోయి, సంక్షేమ పథకాలు అందక, ప్రజలు తీవ్ర సంక్షోభా న్ని ఎదుర్కొంటున్న స్థానిక ఎ మ్మెల్యే, ఎంపీ వారికి ఏమీ సం బంధం లేదన్నట్లు



చోద్యం చూ డడం సిగ్గుచేటు అని అన్నారు. ఇదంతా మరచి కేవలం ఏర్పో ర్ట్ పై దృష్టి సారిస్తూ సిసిఐ భూ ములు అమ్ముకునే ఆలోచన చేస్తున్నారని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఆదిలా బాద్ నియోజకవర్గ పట్టణ అ భివృద్ధికి, 4000 కోట్లతో అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టామ న్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేసి చూస్తే, కాంగ్రెస్ బిజెపి లలో ల్యాండ్ గ్రాఫిక్ కే సులు, పెరిగాయన్నారు, కాంగ్రె స్, బిజెపి లపై ఉన్న వ్యతిరేక తను డబ్బులు మద్యంతో ఓ ట్లు దండుకునే ఆలోచన చేయ డం తగదన్నారు. ఇలాంటి వారిని సైతం పో లీసులు దృ ష్టి సారించక పోవడం వారి ని ర్లక్ష్యం అడ్డుపడుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి నారాయణ, ముక్కెర ప్రభాకర్, మద్దుల ఆశన్న, కొంశటి కేశవ్, ఉ మా కాంత్ రెడ్డి, ఆసిఫ్, గంగుల కిరణ్, గిరి ప్రసాద్, సృజన్, సుధీర్ తదిత రులు పాల్గొన్నారు.





# ఒత్తిడి జయించాలి ముండల విలాస్

**సారంగాపూర్, ఫిబ్రవరి 10,ప్రజా జ్యోతి:** సారంగాపూర్ మండల కేంద్రంలో గల వివేకానంద పాఠశాల లో పదవ తరగతి తరగతి విద్యార్థులకు మంగళవారం మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ మోటివేషనల్ స్పీకర్ ముండల విలాస్ విద్యార్థులకు పరీక్షల పై ఒత్తిడిని అధిగమించడం పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి గల సోపానాలు వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల గీత,ప్రిన్సిపాల్ విమల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

**టూ టౌన్ సీఐ కె. నాగరాజు**

**మతాలను అడ్డుగా పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందే ప్రయ త్నం**

**గతంలో జరిగిన వాటిని వా ట్సాప్ స్టేటస్ గా పెట్టుకొని ఓట ర్లను ప్రలోభం చేసే ప్రయత్నం చేసిన వ్యక్తి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి):** మతాలను అడ్డుగా పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందేలా, ఓట ర్లను ప్రలోభ పెట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు, వాట్సా ప్ స్టేటస్‌లు పెట్టి మతాల మ ధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేసి న వ్యక్తి పై ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు న మోదు చేసినట్లు సీఐ కె. నాగ రాజు తెలిపారు. గతంలో రా జకీయ నాయకులు మాట్లాడి న వీడియోలను వినియోగిస్తూ వాట్సాప్‌లో మత విద్వేషాల ను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టి ఎన్నికల నియామ నిబంధన లను ఉల్లంఘించినందుకు సా యి తేజ ఏ చంటి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మతాలను అడ్డుగా పెట్టుకుని రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను ప్రేరేపించడం, ఓటర్ల ను ప్రలోభ పెట్టడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎన్ని కల సమయంలో సోషల్ మీడి యాలో అసత్య ప్రచారం, వి ద్వేషపూరిత పోస్టులు, ప్రేరే పించే వీడియోలు షేర్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు.ప్రజలు సామాజిక మాధ్యమాల్లో బా ధ్యతాయుతంగా వ్యవహరిం చాలని, మత విద్వేషాలు రెచ్చ గొట్టే పోస్టులు చేయవద్దని సూ చించారు. అనుమానాస్పద పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అం దించాలని కోరారు.

